మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
శుక్రవారం 7 మార్చి 2025 పేజీలు 8

## పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని
# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్





**గద్వాల మేజర్ న్యూస్:** సాంప్రదాయ చేతివృత్తుల వారు ఆర్థికంగా మరింత స్థిరపడేందుకు రూపొందించిన పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లోపీఎం విశ్వకర్మ పథకంపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతరించి పోతున్న చేతి, కుల వృత్తుల వారికి చేదోడుగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవించే వారిలో సామర్థ్యాన్ని పెంచి, నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉత్పాదకత, నాణ్యత, ఉత్పత్తులను మెరుగుపరచి, ఆర్థికంగా చేయూతనిస్తూ జీవనోపాధిని అభివృద్ధి చేయడమే ఈ పథకం లక్ష్యమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, చాకలి, మంగలి, ఉప్పరి, ఎరుకల, దర్జీ తదితర 18 కుల వృత్తుల వారికి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా వ్యాపారాల ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు శిక్షణతో పాటు రుణాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో చేరడం ద్వారా విశ్వకర్మ సర్టిఫికెట్, ఐడి కార్డుతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, టూల్ కిట్లు, రుణ సదుపాయం, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహం, మార్కెటింగ్‌కు మద్దతు లభిస్తుందని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, ఎలాంటి విద్యార్హత లేకున్నా పేరు నమోదు చేసుకోవచ్చని, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉండరాదని అన్నారు. విశ్వకర్మగా పేరు నమోదు కొరకు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆన్ లైన్‌లో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, మొబైల్ నెంబరుతో రిజిస్టర్ చేసుకోవాలని, ఈ దరఖాస్తులను గ్రామ పంచాయతీ స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయి అమలు కమిటీకి పంపుతుందని తెలిపారు. ఎంపికైన వారికి రెండు రకాలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రాథమిక నైపుణ్యం ద్వారా 5 నుంచి 7 రోజులు, అధునాతన నైపుణ్యాన్నికి 15 రోజులు శిక్షణ అందిస్తూ శిక్షణ కాలంలో ప్రతి రోజు రూ. 500 భృతి ఇవ్వడంతో పాటు శిక్షణ అనంతరం 15 వేల రూపాయల విలువైన టూల్ కిట్లు, ధ్రువీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రెండు విడతలుగా మొత్తం 3 లక్షల రూపాయల బంక్ రుణం అందించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో ఒక లక్ష, రెండో విడతలో రూ.2 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు సహకరించాలని పేర్కొన్నారు. ఈ రుణానికి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రామలింగేశ్వర్ గౌడ్, మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ ఏడి శివ రామ్ ప్రసాద్, ఢిల్లీ ప్రతినిధి సంజీవ్ కుమార్ సైని, ఇంచార్జ్ డి.పి.ఓ నాగేంద్రం, ఎల్డియం అయ్యపు రెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు,చేనేత మరియు జౌళి శాఖ ఎ.డి గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలను బలోపేతం చేయాలి
### - రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ సురేంద్రమోహన్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలో సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఆదేశించారు బుధవారం రాత్రిజిల్లా కలెక్టర్ కార్యాలయం లోని మినీ సమావేశ మందిరం లోజిల్లా కేంద్ర సహకార బ్యాంకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పి. ఏ.సి.ఎస్) లప, యాసంగి ధాన్యం సేకరణ కార్యచరణ ప్రణాళిక పై కలిసి సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచీలలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు తెలిసిన వెంటనే రికవరీకి చర్యలు తీసుకొని, ఇందులో ఉన్న వారి పై ఆస్తులను జప్తు చేయాలని ఆయన ఆదేశించారు జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పనితీరును ఆయన సమీక్షించారు .తక్కువ గ్రేడింగ్ లో ఉన్న వాటిని ఉన్నత గ్రేడింగ్ తీసుకువచ్చేందుకు జిల్లా సహకార అధికారి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ బ్యాంకులు ఎల్పిజి ఫిల్లింగ్ స్టేషన్, గోడౌన్ లు, జన ఔషడి కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు .పి. ఏ.సి.ఎస్ గోదాం లు భారత ఆహార సంస్థ కు ధాన్యం నిల్వ కు ఇవ్వడానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన సమావేశంలో ఆదేశించారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,రాష్ట్ర సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ శ్రీనివాసరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా సహకార అధికారి శంకరాచారి మార్కెటింగ్ శాఖ ఆర్.డి.డి. ప్రసాద్ జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి తదితరులు పాల్గొన్నారు

# తాండల సమగ్ర అభివృద్ధికి పాటుపడుతా
### -ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి మేజర్‌న్యూస్:** తాండలు అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు పాటుపడతానని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని వసురాంతాండలో గురువారం. నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. తండాల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి, డ్రైనేజీ, పాఠశాలలో అవసరమైన మౌళిక వసతులు వంటి అభివృద్ధి పనులకు అవసరమైన ప్రతిపాదనలు పంపిస్తే నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద క టుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ.20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీజ తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, వెంకటస్వామి, హరీష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వీరేందర్, రాంచందర్ నాయక్, మాజీ సర్పంచులు అవంతి శంకర్, గంగనమోని తిరుపతయ్య, రాంచందర్, అమృత్ రెడ్డి, గోవిందు నాయక్, బసవ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దోమలపెంట ఎస్.ఎల్.బి.సి.లో చిక్కుకున్నవారిని గుర్తించడానికి
# కేరళ నుంచి క్యాడవర్ డాగ్స్

- ఐ.ఐ.టి నిపుణుల బృందంతో టన్నెల్‌లోకి వెళ్ళిన సింగరేణి, ఎన్.డి.ఆర్. ఎఫ్ బృందాలు
- పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ సహాయక బృందాలకు దిశా నిర్దేశం చేస్తున్న డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ క అరవింద్ కుమార్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలో గల ఎస్ఎల్బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు కేరళ నుంచి ప్రత్యేకంగా క్యడవర్ డాగ్స్ లను రప్పిస్తున్నట్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం టన్నెల్ వద్ద జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తో కలిసి ఐ. ఐ.టి నిపుణులు, సింగరేణి సాంకేతిక నిపుణులు, సైనిక అధికారులు, ఎన్.డి.ఆర్.ఎఫ్,అధికారులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఉదయం ఎన్.డి.ఆర్.ఎఫ్, సింగరేణి, ఐ. ఐ.టి నిపుణులతో పాటు సైనిక అధికారులు టన్నెల్ లోపలికి వెళ్ళారు.ఒక చివర నుంచి మట్టిని తీసి ఎక్సలేటర్ పై వేస్తూ నీటిని మరో వైపు దారి మళ్ళీస్తూ ముందుకు సాగాలని సూచించారు. సింగరేణి సిబ్బంది తోపాటు యాంత్రిక సహకారం తీసుకుంటూ మనుషులు బురదను బయటికి తరలించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మధ్యాహ్నం వరకు టన్నెల్ కు డాగ్స్ చేరుకుంటాయని తెలిపారు. టన్నెల్ లోపల పనిచేసేవారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఎన్.డి.ఆర్.ఎఫ్. అధికారులు, సింగరేణి అధికారులు, ఐ. ఐ టి నిపుణులు తదితరులు పాల్గొన్నారు.







## మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న ముఖ్యమంత్రి,ఎమ్మెల్యేలు



**మదనాపురం మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కుమార్తె ప్రీతి రెడ్డి భరత్ రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ శంషుద్దీన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** వాహనదారులు రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని ఎస్ఐ శంషుద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్చర్ల-కోడాడ జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేసి వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ శంషుద్దీన్ మాట్లాడుతూ వాహనదారులు తమ వెంట వాహనానికి సంబంధించి ఆర్సీ, లైసెన్స్, ఇన్సురెన్సూ, పొల్యూషన్ తదితర పత్రాలు వుంచుకోవాలని అన్నారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా నడిపితే చర్యలు తీసుకొంటామని అన్నారు. మధ్యం సేవించి వాహనాలు నడిపితే అధికంగా ప్రమాదాలు చోటుచేసుకొంటాయని అన్నారు. ద్వీచక్ర, ఫోర్ విల్లర్ వాహనదారులు, హెల్మెంట్, సీటుబెల్టులు ధరించాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడుపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై శంషుద్దీన్ అన్నారు. ఉన్నారు. తనిఖీల్లో పీసీలు శేఖర్, ప్రశాంత్, సరిత, జంగయ్య ,వేణు నాయక్ తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియల కోసం నాగం తిరుపతిరెడ్డి ఆర్థిక సహాయం



**రేవల్లి మేజర్ న్యూస్:** నాగపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దొడ్డి కుర్మయ్య తల్లి జంగమ్మ (75) గత కొద్దిరోజులుగా కిడ్నీ సమస్యలతో బాధపడుతూ బుధవారం మరణించడం జరిగింది . సమాచారం తెలిసిన వెంటనే బిఆర్ఎస్ పార్టీ మండల ఇన్చార్జ్ నాగం తిరుపతిరెడ్డి గురువారం పార్టీ కార్యకర్త లోడే పర్వతాలు ద్వారా జంగమ్మ అంతక్రియల కోసం పది వేల రూపాయలు పంపించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీనాయకులు బాధితుడి కుటుంబాని పరామర్శిస్తూ బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు కూడా బిఆర్ఎస్ అండగా ఉంటుందని పార్టీ నాయకులు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, రాంబాబు, కత్తె రాముడు, గోవిందు తదితరులు ఉన్నారు.

## కేఎలి కాలువలో గుర్తు తెలియని వృద్ధురాలి శవం లభ్యం



**బిజినేపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని పోలేపల్లి గ్రామ సమీపంలోని కేఎస్ఐ కాలువలో గుర స్తి తెలియని వృద్ధురాలి శవం లభ్యమైనట్లు ఎస్ఐ కె.శ్రీనివాస్ గురువారం తెలిపారు. స్థానికులు కేఎస్ఐ కాలువలో శవం తేలిందని సమాచారం ఇవ్వడంతో కాలువలో నుంచి శవాన్ని బయటకు తీసి పంచనామ ' చేసి శవాన్ని నాగర్కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలిం చినట్లు తెలిపారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రామ్ లాల్



**మక్తల్ మేజర్ న్యూస్** మక్తల్ సర్కిల్ఇన్స్పెక్టర్గా గురువారం రామ్లాల్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. రామ్ లాల్ ఇంతకు ముందు నారాయణపేట యస్.బి సిఐ గా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రావడం జరిగింది. అనంతరం మక్తల్ సిఐ రామ్ లాల్ మాట్లాడుతూ%ా% సర్కిల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలు పరిరక్షిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని సిఐ రామ్ లాల్ తెలిపారు.

## వివాహ వేడుకల్లో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** షా గార్డెన్స్ లో కర్ణేకోట వెంకోబజీ కూతురు మనీష బాయి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**మదనపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన వంగూరు శారద కురుమూర్తిల ఏకైక కుమార్తె పూజిత శ్రీకాంత్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు. ఈ కార్యక్రమంలో పెంటన్న యాదవ్, మహేష్ యాదవ్, రవీందర్ యాదవ్, రవికుమార్ యాదవ్, మహేష్ యాదవ్, సురేష్ యాదవ్, జాంగిర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ఓర్సు గోపాల్ కూతురు మల్లేశ్వరి వివాహ వేడుకలో హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి,మండల మాజీ ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు,యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గద్వాల జిల్లా నాయకులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పార్చర్ల, మన్నాపురం,దోర్నాల గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ గద్వాల జిల్లా సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెదొడ్డి రామకృష్ణ, పాతపాలెం ఆనంద్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, ధరూర్ రవి హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, బెల్లం కృష్ణ,గోవింద్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు,యువత చూపు బిజెపి వైపు

### - బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో బిజెపిని గెలిపించి ఉపాధ్యాయులు, యువకులు బిజెపి వైపు నిలబడ్డారనీ నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ విజయాన్ని జాతీయవా దులు అమితంగ ఆనందించే రోజు అన్నారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం అనిర్వచనీయం అన్నారు. అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ 4 ఉమ్మడి జిల్లాలు 44 అసెంబ్లీ నియోజకవర్గాలలో 254000 గ్రాడ్యుయేట్లు ఓట్లేయగా 56 మంది అభ్యర్థులు పోటీపడితే బిజెపి అభ్యర్థిపై అనేక ఫేక్ న్యూస్ ప్రచారం చేశారన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి కొరకు ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తీవ్రంగ ప్రయత్నం చేశారనీ, వామపక్షాలు అధికారపక్షానికి మద్దతు ఇచ్చినా. బిఎస్పి అభ్యర్థికి బిఆర్ఎస్ మద్ధతు ఇచ్చినా పోరాడి గెలిచిన బిజెపి శ్రేణులను నడిపిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్కు అభినందనలు తెలిపారు. తెలంగాణలో హామీల అమలులో విఫలమైన ఖాంగ్రెస్ పార్టీనీ ఓడించిన యువతకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శరభలింగంకు గౌరవ డాక్టరేట్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న శరభ లింగంకు, ప్రపంచ సాంస్కృతిక మరియు పర్యావరణ పరిరక్షణ కమిషన్ న్యూఢిల్లీ, గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేశారు. ఆయన సామాజిక, సాంస్కృతిక ఆరోగ్య సేవలకు,యువతలో మార్పులు తీసుకు రావడం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మలవి సర్జన, సాంఘిక దురాచారాలపై, స్వచ్ఛందంగా ప్రచారం చేయడం,కరోనా కష్టకాలంలో ప్రజలను చైతన్య పరచడం, యువజన సంఘాల సమాఖ్య అధ్యక్ష హోదాలో యువతలో చైతన్యాన్ని కలిగించడం,సమాజంలో ఉన్న మూఢ నమ్మకాల పట్ల ప్రజలను చైతన్య పరచడం వంటి,తదితర విషయాలు పరిగణలోకి తీసుకొని,ఈ గౌరవ డాక్టరేట్ పట్టా ప్రధానం చేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు రావడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలని, ఈ అవార్డు నావృత్తి పరమైన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన శరభ లింగంకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్ణీత గడువులోపు అనుమతులు ఇవ్వాలి

### -స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా పరిశ్రమల శాఖకు దరఖాస్తు చేసుకున్న వారికి నిర్దేశించిన గడువులోపు అనుమతులు ఇవ్వాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ లో ఏర్పాటు చేసిన టీజీ ఐ పాస్ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నెల నెలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశపు ఎజెండాలోని వివిధ అంశాల గురించి పరిశ్రమల శాఖ జిఎం భరత్ రెడ్డి అదనపు కలెక్టర్ కు వివరించారు. టీజీ ఐపాస్ కింద గత జనవరి నుంచి ఈ నెల 6 వరకు 19 పరిశ్రమల కై అనుమతుల కోసం సంబంధిత శాఖలలో దరఖాస్తు చేసుకోగా వాటిలో 8 అనుమతులు మంజూరయ్యాయని, మిగతా 11 ప్రాసెస్ లో ఉన్నాయని జీ.ఎం. తెలిపారు. అలాగే టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, పి హెచ్ సి లకు చెందిన 17 దరఖాస్తుదారులకు సబ్సిడీ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్టీవో మేఘా గాంధీ, లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, సబ్ రిజిస్ట్రార్ రామ్ జీ, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రెహమాన్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి అక్బర్ హబీబ్, కార్మిక శాఖ అధికారి మహేష్ కుమార్, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మెర్సీ వసంత, భూగర్భ జల శాఖ సీనియర్ అసిస్టెంట్ చైతన్య కుమార్, అగ్నిమాపక శాఖ అధికారి, మైనింగ్ శాఖ, కమర్షియల్ టాక్స్ అధికారి,తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: వనపర్తి పట్టణ ఎస్ఐ హరి ప్రసాద్



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన కు సంబంధించిన వివిధ రకాల పోస్టర్లను పట్టణ ఎస్ ఐ హరి ప్రసాద్ అవిష్కరించరు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ ఐ హరి ప్రసాద్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు ఎవరైనా బాల్య వివాహాలు చేసిన ప్రోత్సహించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. అత్యవసర సమయంలో బాలల కోసం ఏర్పాటుచేసిన చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, 112, 100 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఔట్రిచ్ వర్కర్ కె నరేష్ మరియు పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రెండవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు రెండో రోజు ప్రశాంతంగా ముగిసినట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్, ప్రిన్సిపల్ రామ్ రెడ్డి తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో ఏడు సెంటర్లలో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు, తెలుగు, హిందీ, ఉర్దూ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు,1496 విద్యార్థులకు గాను 1360 మంది విద్యార్థులు హాజరయ్యారని,36 విద్యార్థులు గైహాజరయ్యారని తెలిపారు, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ రామ్ రెడ్డి పేర్కొన్నారు.

## నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన

**కల్వకుర్తి మేజర్ న్యూస్:** నేడు కల్వకుర్తిలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని పంజుగుల గ్రామంలో ఉదయం పి హెచ్ సి శంకుస్థాపన, సుద్దకల్ గ్రామంలో సిసి రోడ్డు శంకుస్థాపన, కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ, రఘుపతిపేటలో సబ్ స్టేషన్, చెక్ డ్యామ్, ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన, కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరవుతున్నట్లు తెలిపారు, అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటలకు కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ కొనుగోలు కేంద్రం ఎమ్మెల్యే ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అడ్డాకుల తహసీల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** ఇటీవల అడ్డాకుల మండల తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శేఖర్ ను అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో శేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ జగదీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హేమవర్ధన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**- సిఐటియు ఆధ్వర్యంలో జనరల్ ఆస్పత్రి సూపర్ డెంట్‌కు వినతిపత్రం**

**- మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పసియొద్దీన్**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రఘు కు గురువారంవినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫసియోద్దీన్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు గతంలో పనిచేసిన ఎస్ఎస్ కన్సల్టెన్సీ కింద పని చేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వేతనాలు చెల్లించమంటే అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నాడని ఆయన విమర్శించారు.. అతి తక్కువ వేతనంతో కనీసం ప్రతి నెల పిఎఫ్ కట్ చేయాల్సి ఉన్న కొంతమందికి మూడు సంవత్సరాలుగా పీఎఫ్ కట్ చేయకుండా ఆ సొమ్మును దోచుకున్నాడని ఆయన అన్నారు. టెండర్ రాలేదని సాకుతో కోపంతో బిల్లులు ఇవ్వలేదని సాకుతో కార్మికుల వేతనాలు పెండింగ్లో పెట్టి అనవసరమైన కేసులు పెట్టి కార్మికులకు రావాల్సిన పెరిగిన వేతనాలు రాకుండా కాంట్రాక్టర్ రెండు సంవత్సరాలుగా కార్మికులను ఇబ్బందులకు గురి చేశాడని ఆయన అన్నారు. అందులో భాగంగా జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ రఘు గారి చొరవతో పాత కాంట్రాక్టర్ ని తొలగించి కొత్త కాంట్రాక్టర్ సాయి సెక్యూరిటీ సర్వీసెస్ వారికి అప్పగించి కార్మికులకు వేతనాలు పెంచడంలో కృషి చేశాడని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా కొత్త కాంట్రాక్టర్ వచ్చిన తర్వాత కార్మికులకు పూర్తిస్థాయిలో జీతాలు ఇప్పటివరకు రాలేదని ఆ విషయమై సూపర్డెంట్ గారిని అడగగా టెండర్ అగ్రిమెంట్ చేయించి పూర్తిస్థాయిలో వేతనాలు చెల్లిస్తానని కార్మికులకు సిఐటియు నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. గతంలో పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించడానికి సూపర్డెంట్ చొరవ తీసుకొని తొందరగా చెల్లించే విధంగా కృషి చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పోదిల రామయ్య బాలకిష్టమ్మ రాధ రేణుక సంతోష లక్ష్మి శ్రీదేవి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి - ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ, మేజర్‌న్యూస్:** నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో ఇసాక్ హుసేన్ అన్నారు. గురువారం మండంలోని సిర్సనగండ్ల, రామచంద్రాపు రంలో నర్సరీలను గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ వేసవిలో నర్సరీల్లోని మొక్కలు చనిపోకుండా షేర్ నెట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. మొక్కల మధ్య కలుపు మొక్కలు పెరిగితే వాటిని తొలగించి మొక్కలకు నీళ్లు పెట్టి పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో వాటర్ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించి నీటి ఎద్దడి లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ కార్మికులు సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేసి సిగిరిగేషన్ షెడ్లల్లో కంపోస్టు ఎరువును తయారు చేయాలని అన్నారు. గ్రామాల్లో ప్రతిరోజు రోడ్లు, పరిసరాలను పరిశుభ్రంగా వుంచి శా నిటేషన్ చేయాలని అన్నారు. ఇంటిపన్నులు నూరు శాతం వసులు చేసి ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. అనంతరం మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయం ఆవరణంలో శానెటరి కాంప్లెక్స్ నిర్మాణం పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్ ఏపీవో లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు సురేందర్రెడ్డి, శ్రీను, మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# 2 ఎమ్మెల్సీ స్తానాలో గెలిచి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ

**- బీజేపీ అచ్చంపేట పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ గౌడ్**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండింటిని సొంతం చేసుకోవడం పార్టీ బలాన్ని, ప్రజాదరణను మరోసారి స్పష్టంగా చాటిందని బీజేపీ అచ్చంపేట పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగామనేందుకు ఈ గెలుపు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో బీజేపీ శ్రేణులు మిఠాయిలు పంచుకుంటూ, టపాసులు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్ మాట్లాడుతూ ఈ విజయం చిరస్మరణీయమని, తమ బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. విజయాన్ని అందించిన తెలంగాణ మేధావులు, టీచర్లు, పట్టభద్రులు, శ్రమించిన పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఆదిలాబాద్- నిజామాబాద్-కరీంనగర్ -మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, ఇదే సెగ్మెంట్ నుంచి టీచర్ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య గెలవడం గర్వకారణం. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా మేధావులు మొదలుకుని అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపే మొగ్గుచూపుతున్నారనేందుకు ఇదే నిదర్శనం బీజేపీ జిల్లా కార్యదర్శి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు ఇస్లావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసినా, అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారు అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు నిద్రను వీడి ప్రజా సమస్యల పరిష్కారానికి పాటు పడాలని స్పష్టం చేసారు కార్యక్రమంలో బీజేపీ నాయకులు రేనయ్య, రాంచంద్రయ్య, బిమయ్య, గోలి రెనయ్య, పత్య నాయక్, తేజస్విని, మహేశ్వరి, మధు భూపాని, భయ్య రాజు, చైతన్య చారి, అఖిల్ రెడ్డి, శివాజీ నరేష్, చందులాల్ చౌహాన్, శివ చంద్ర, సురేష్ పమార్ వెంకటేష్,అనిల్, అభిరామ్, చందు, తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి భవితకు పునాది -ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో మండల పరిధిలోని కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఎంపీడీవో జయరాం నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు,పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు,సాయంత్రం విద్యార్థులకు అందించే స్నాక్స్ (చిరుతిండిపదార్థాల)ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు నిర్మాణానికి పదవ తరగతి పునాదని, పరీక్షలకు ఒత్తిడి లేకుండా తయారవ్వాలని,పరీక్ష వేళలో ఆరోగ్యం నియమాలు పాటించాలని, విశ్రాంతికి సమయం కేటాయించాలని, విద్యార్థులందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవ్వాలని, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాయవరం ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం గురువారం ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ గా కార్తీక్ డీఈవోగా అభిషేక్ , ఎంఈఓ గా వైష్ణవి, ప్రధానోపాధ్యాయురాలిగా భవ్యశ్రీ విధులను నిర్వహించారు. తరగతి గదుల యందు చాత్రోపాధ్యాయులు బోధనోపకరణముల సహకారంతో చక్కని ప్రావీణ్యాన్ని కనబరుచుతూ పాఠ్యాంశాలను బోధించి సందర్శకులను ఆకట్టుకున్నారు. ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు పాఠశాలలను సందర్శించి విద్యార్థులను అభినందించారు. సాయంత్రం జరిగిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా హజరైన ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో చదువుకుంటున్న 22 మంది విద్యార్థులకు షూస్ ఇప్పిస్తానని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర ,ఉపాధ్యాయులు హరిప్రసాద్,అంగన్వాడీ టీచర్లు మంజుల,లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దొడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు టీచింగ్ పరికరాలతో విద్యాబోధన చేయడం జరిగింది. డీఈవోగా హిమశ్రీ, ఎంఈఓగా శివశంకర్, కాంప్లెక్స్ హెచ్ఎంగా శివకుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వి.శివకుమార్, పీఈటిగా లోకేష్, ఏపిపిఎస్ చైర్మన్గా అమూల్య, విధులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు భాను ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ యాదిలాల్, మాజీ సర్పంచ్ రాములు, బాలరాజ్, ఏపిపిఎస్ చైర్మన్ మల్లేశ్వరి, ఎస్ఎంసి చైర్మన్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండలం కోటకొండ గ్రామంలోని గల ప్రైవేట్ పాఠశాల చైతన్య స్కూల్లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు క్లాసులు బోధించడం మిగతా విద్యార్థులు ఉత్సాహంగా ఆకట్టుకున్నారు. 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా కలెక్టర్గా కావ్య ప్రిన్సిపాల్గా అశ్విని డీఈవో ముబ్బసిర్. ఎంఈఓ మణికంఠ. అడిషనల్ కలెక్టర్ కార్తీక్. ఫీదాహెూదాల్లో ఉపాధ్యాయులుగా విద్యార్థులు విధులు నిర్వహించారు. వీరందరికీ పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం. ప్రతాప్ వెంకటయ్య అనిత సరళ ధర్మవతి సునీత మహేశ్వరి ఎం అనిత నరేష్ పూజ రాజమణి కళావతి. నువ్వు పాల్గొన్నారు

# ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో 13 వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు

### - మినిస్ట్రీ ఫర్ హెూమ్ అఫైర్స్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సెక్రటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో కొనసాగుతున్న సహాయక చర్యలను 13వ రోజు గురువారం సాయంత్రం కేంద్రం నుండి విచ్చేసిన మినిస్ట్రీ ఫర్ హెూమ్ అఫైర్స్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సెక్రటరీ కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ పర్యవేక్షించారు ఢిల్లీ నుంచి వచ్చిన ఆయనకు రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్ టన్నెల్ లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. టన్నెల్ లోపల 13.650 కిలోమీటర్ల ప్రాంతంలో టన్నెల్ బోర్ మిషన్ పై రాళ్లు, మట్టి పడి దాదాపు 150 మీటర్ల పొడవు ఉన్న టన్నెల్ బోర్ మిషన్ పూర్తిగా ధ్వంసం అయ్యిందని, అందులోనే 8 మంది ఇరుక్కు పోయి ఉన్నట్లు వివరించారు. నీరు రావడం, మట్టి, రాళ్లతో కలిసి పోయిందన్నారు. ప్రస్తుతం టి.బి.యం ను కొద్దికొద్దిగా కట్ చేస్తూ ముందుకు కార్మికులను అన్వేషిస్తున్నట్లు వివరించారు. కార్మికులను గుర్తించడానికి కేరళ నుండి క్యాడవర్ డాగ్స్ లను రప్పించినట్లు వివరించారు. కన్వేయర్ బెల్ట్ సైతం పనిచేయడం ప్రారంభమయ్యింది. మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటికి తీయించే ప్రక్రియ మొదలైతే సహాయక చర్యలు వేగవంతం అవుతుందన్నారు అనంతరం టన్నెల్ లోపల ఉన్న ప్రస్తుత పరిస్థితులు, కొనసాగుతున్న పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు ఎన్.డి ఆర్.ఎఫ్. సిబ్బంది, కేరళ నుంచి వచ్చిన క్యాడవర్ డాగ్ స్క్వాడ్ తో కలిసి సాయంత్రం టన్నెల్ లోకి బయలుదేరి వెళ్లారు. అక్కడ క్యాడవర్ డాగ్ లను ఎక్కడినుంచి తీసుకువెళ్ళాలి, ఏ ప్రాంతంలో చూపించాలి అనే విషయాన్ని పరిశీలించి శుక్రవారం ఉదయాన్నే క్యాడవర్ డాగ్ లను వారి స్క్వాడ్ తో సహా పంపించడం జరుగుతుంది నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, డోగ్ర రెజిమెంట్ కమాన్డెంట్ పరిక్షిత్ మెహ్రా,ఎన్.డి.ఆర్.ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, జయప్రకాష్ అసోషియేట్ యం.డి. పంకజ్ గౌర్ తదితరులు ఉన్నారు

# మండలంలో ఘనంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి అఖండ మెజారిటీతో విజయదుందుభి మోగించిన సందర్భాన్ని పురస్కరించుకొని పీఆర్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు వసంతపురం రాజు, ప్రధాన కార్యదర్శి నాయిని విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక సింగిల్విండో భవనంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఇట్టి సందర్భాన మండల అధ్యక్షులు వసంతపురం రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన రెండవ పీఆర్సీ కమిషన్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేవలం 7.5% ఫిట్మెంట్ సిఫార్సు చేయగా దాన్ని 30% శాతానికి పెంచిన ఘనత కేవలం పీఆర్టీయు టీఎస్ సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న పింగళి శ్రీపాల్ రెడ్డి కృషే అన్నారు. నేడు రాష్ట్రంలో ఇప్పటికే పెండింగ్లో ఉన్న 5 డీఏలతో పాటు మెరుగైన పీఆర్సీ సాధనకు, అదేవిధంగా ఓల్డ్ పెన్షన్ సాధనే ధ్యేయంగా చట్ట సభల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల గొంతుకై పోరాడుతారన్నారు. త్వరలో ప్రజాప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఒప్పించి, మెప్పించి ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలను సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివశంకర్ యాదవ్ ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జయంత్ రెడ్డి, పెబ్బేరు మండల అధ్యక్షులు దాసరి చిన్న రాములు, శ్రీరంగాపూర్ మండల కార్యవర్గ సభ్యులు దామోదర్ బాబు, మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నాగేంద్రం గౌడ్, ప్రాథమిక కార్యకర్తలు రవిందర్ రెడ్డి, మేఘా రెడ్డి, శ్రీ ఎల్లస్వామి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం

### - శిక్షణా కార్యక్రమం పరిశీలించిన కేంద్ర అధికారులు




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జాతీయ విపత్తుల నివారణ సంస్థతో చేసుకొన్న అవగాహన ఒప్పందం ప్రకారం రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ జిల్లాలో ఎంపిక కాబడిన 300 మంది ఆపద మిత్ర వాలంటీర్లకు 3 దశలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలను పరిశీలించుటకు కేంద్ర అధికారులు ఆర్ ఎస్ మిశ్రా , ఏ.లికున్ పాత్రా లు రాష్ట్ర నోడల్ అధికారి గౌతమ్ తో కలసి సంయుక్తంగా జడ్.పి. మీటింగ్ హాల్ నందు శిక్షణ ను పరిశీలించారు. ఈ శిక్షణలో మాజీ సైనికులు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., నెహ్రూ యువ కేంద్ర సభ్యులు,అన్ని గ్రామ స్థాయిలో ఉండే స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొనడం పై సంతోషం వ్యక్తం చేసినారు. వాలంటీర్లలలో కేంద్ర అధికారులు అవగాహన స్థాయిలను అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామ స్థాయిలో ఆకస్మికంగా జరిగే సహజంగా , మానవ చర్యల వల్ల కలిగే విపత్తులకు గోల్డెన్ అవర్ లో స్థానికంగా ఉండే పౌరులు యే విధంగా ప్రతిస్పందించాలో ప్రతి ఒక్కరికి ఆపదమిత్ర వాలంటీర్లు తెలుపాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి కిశోర్, కల్లెక్టరేట్ తహసిల్దార్ జె. సువర్ణరాజు, జిల్లా శిక్షణ కేంద్ర కోఆర్డినేటర్ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామి జయంతి సందర్బంగా చలివేంద్రం ప్రారంభం

### - చిల్డన్స్ అసుపత్రిలో పండ్లు పంపిణి



**నారాయణపేట టౌన్ మేజర్న్యూస్:** శ్రీరాఘవేంద్ర స్వామి వారి 340జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్వామి వారి భక్తులు కూరగాయల రవికుమార్ గౌడ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందర ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని తహసీల్దార్ అమరేందర్ కృష్ణ మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ హరి నారాయణ్ బట్టడ్ లు ప్రారంబించారు అంతకు ముందు చిల్డ్రన్స్ ఆసుపత్రి లో పండ్లు పంపిణి చేశారు ఈసందర్బంగా తహసీల్దార్ అమరేందర్ కృష్ణ మున్సిపల్ వైస్ చేర్మెన్ హరి నారాయణ్ బట్టడ్ మాట్లాడుతు గత 10సంవత్సరాలనుండి రాఘవేంద్ర స్వామి భక్తులు వేసవి కాలం లో ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనసీయమని అన్నారు అనంతరం నిర్వాహకులు తహసీల్దార్ మున్సిపల్ వైస్ చేర్మెన్ లను శాలువ పూల మాలతో సత్కరించి స్వామి వారి ప్రసాదం అందించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జి రాఘవేందర్ రెడ్డి మోహన్ గందె ఉమాకాంత్ విద్వాన్ అనిల్ కుమార్ జ్యోషి ప్రసాద్ శేషు ధరణి ధర్ దీక్షిత్ గురు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్‌ని అభినందించిన ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జార?ండ్ రాజధా ని రాంచీలో 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్లో తెలంగాణ పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ పోలీస్ బృందం ఓవరాల్ టీమ్ ఛాంపియన్షిప్ తో పాటు అన్ని రాష్ట్రాల కంటే అత్యధిక పథకాలు సాధించి అగ్ర భాగాన నిలిచింది. అందులో నారాయణపేట కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్ బాంబు డిస్పోజల్ టీమ్ నుండి రూమ్ సెర్చింగ్ లో ప్రతిభ కనబరిచి వి ఐ పి రూమ్ సెర్చింగ్ ఈవెంట్ లో ప్రతిభ కనబరిచి సెకండ్ పొజిషన్లో ట్రోఫీ సొంతం చేసుకోవడం జరిగింది. అందులో జిల్లా నుండి పాల్గొని ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్ గురువారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మర్యాదపూర్వకంగా ఎస్పీ కార్యాలయంలో కలవగా అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ. నరసింహ, పీసీ చంద్ర శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన కాంప్లెక్స్ హెచ్ఎం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ఖాన్ దోడ్డి ప్రాథమిక పాఠశాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. 40 రోజుల యాక్షన్ ప్లాన్ ను పూర్తిగా అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2,3 తరగతి విద్యార్థులను సంకలనం,వ్యవకలనం పై ప్రశ్నలకు విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టి పలు సమస్యలు బోర్డు పై చేయించారు. ఆనంతరం ప్రత్యేక ప్రణాళికతో భోధన చేస్తూ, ఎఫ్ఎల్ఎన్,ఎస్ఎ 2 పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేస్తూ సిలబస్ ను కవర్ చేయాలని సూచనలు, సలహాలు సూచించారు. మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించి ప్రతిరోజు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని రుచిగా వండాలన్నారు. వేసవికాలం కావడంతో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీళ్ళు అందించాలని తెలిపారు. పలు రికార్డ్ రిజిస్టర్లను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాఘవేంద్ర, ఉపాధ్యాయులు మోహన్ పాల్గొన్నారు.

## మంత్రాలయం వేదికగా భరత నాట్య నృత్య ప్రదర్శన




**మక్తల్ మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారి పట్టాభిషేకం వర్ధంతి ఉత్సవాల్లో సందర్భంగా మక్తల్ పట్టణ కేంద్రానికి చెందిన విద్యార్థినిలు అద్భుత నృత్య ప్రదర్శన ఇచ్చి మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు వారి ఆశీస్సులు తీసుకొని ప్రశంసా పత్రం, బహుమతులు అందుకున్నారు.అధ్య నృత్యాలయ అకాడమీ ఆధ్వర్యంలో పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇతిహాసాలకు సంబంధించిన భరత నాట్యప్రదర్శన ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గురువు హారతి జ్యోషి, విద్యార్థినిలు సాయిసప్తశ్రీ ,బృంద,ఆరాధ్య,ప్రవస్య,ప్రసన్న ,హాసిని ,అక్షిత, క్రితి, మనశ్విని, దత్తు, ప్రణవి తదితరులు పాల్గొన్నారు

## పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్






**గద్వాల మేజర్ న్యూస్:** నీట్ యూజీ - 2025 పరీక్షను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించేందుకు, పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాలను నీట్ పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేయడానికి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గదుల వసతులు, సీటింగ్ ఏర్పాట్లు, సీసీటీవీ నిఘా, టాయిలెట్ల, వెంటిలేషన్,తదితర అంశాలను పరిశీలించి, పాఠశాల యాజమాన్యానికి అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ యూజీ - 2025 (మే 4, 2025) పరీక్ష నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మార్గదర్శకాలను అనుసరించాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపా యాలను అందుబాటులో ఉంచేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు తగిన సీటింగ్ వ్యవస్థ కల్పించి, సీసీ టీవీ పర్యవేక్షణను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాల భద్రతతో పాటు, విద్యుత్, తాగునీరు,పరిశుభ్రత,టాయిలెట్ వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక సదుపాయాలు అందించడంతో పాటు, పరీక్షా కేంద్రాల్లో శుభ్రత, ప్రశాంతత నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యం ఎదుర్కొనకుండా ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మండల విద్యాధికారి శ్రీనివాసులు,ప్రిన్సిపల్స్ ఇమాన్యుల్,జహీరుద్దీన్, కోఆర్డినేటర్ వెంకట్, గద్వాల్ టౌన్ ఎస్సై కళ్యాణ్,గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించండి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు




**తెలకపల్లి మేజర్ న్యూస్** : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు ప్రజా సమస్యల పరిష్కార అధ్యాయనం లో భాగంగా గురువారం నాడు తెలకపల్లి మండల పరిధిలోని కారువంగ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం గత సంవత్సరం పూర్తయిన ప్రారంభానికి నోచుకోక పోవడం విడ్డూరమన్నారు స్థానిక ప్రజలు చుట్టు పక్కల ఉన్న గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందక ఆరోగ్యరీత్యా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు భవన నిర్మాణ పనులు పూర్తయిన ప్రభుత్వ వైఫల్యం వలన అధికారుల అలసత్వం వలన నేటికీ ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి నోచుకోక మూతబడి ఉందని విమర్శించారు ప్రస్తుత ఆరోగ్య కేంద్రం గ్రామ పంచాయతీలోనే కొనసాగించడం వలన అటు గ్రామపంచాయతీకి ఇటు ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని దీనిని ప్రభుత్వ వైద్య అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపి వెంటనే ప్రారంభించాలని కోరారు లేదంటే గ్రామ ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తాము హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోపాల్ లక్ష్మణ్ మండల్ నాయకులు నందిపేట భాస్కర్ గోరటి కాశన్న గ్రామస్తులు తిరుపతయ్య సత్యనారాయణ శంకర్ సరస్వతమ్మ బాలమ్మ వాలీతమ్మ జగదీష్ జుట్క లక్ష్మయ్య రమేషు తదితరులు పాల్గొన్నారు

## ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### - సిపిఎం మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్



**అచ్చంపేట మేజర్ న్యూస్:** ఇల్లు లేని నిరుపేదలందరికీ అధికారంలోకి రాంగానే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దళిత కాలనీలో సర్వే నిర్వహించడం జరిగిందని. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు తలదాచుకోవడానికి ఇండ్లు లేకపోవడం దుర్మార్గమని ఇట్లాంటి నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాల్సిన బాధ్యత పాలకులదని గుర్తు చేశారు. ఒక్క పూరి గుడిసెలోనే 12 మంది నివాసం ఉంటున్నారు ఇట్లాంటి వాళ్లను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో స్థానిక సమస్యలు దళిత కాలనీలో సీసీ రోడ్లు, మంచినీటి సమస్య, తీవ్రంగా ఉందని పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, సిసి రోడ్లు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత కాలనీలో ఇల్లు నిర్మాణం చేసుకునే స్తోమత లేక బేస్మెంట్ వరకు నిర్మాణం చేసుకొని గుడారాలు వేసుకొని జీవనం గడుపుతున్నారని, అట్లాంటి నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కొండనాగుల గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ కూడా ప్రభుత్వ స్థలము గుర్తించి స్థలం ఇచ్చి ఇందిర మైండ్లు నిర్మాణం కోసం సహకరించాలని డిమాండ్ చేశారు లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థలాన్ని ఆక్రమించి అందరితో గుడిసెలు వేయిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి భాస్కర్, నాయకులు మహేందర్, లక్ష్మయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు

## కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి -సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షు భూపాల్ డిమాండ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ధరలకనగుణంగా 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిామెంటు పరిధిలో ఉన్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో గురువారం రోజు ఉద్యోగ కార్మికుల ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పాల్గొని మాట్లాడారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిాస్మెంటు పరిధిలో పనిచేస్తున్న కోటి 20 లక్షల మందికి వర్తించే జీవోలను పెరుగుతున్న ధరలకనుగుణంగా2012 నుంచి నేటి వరకు సవరించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతన జీవోలను సవరించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత టీ ఆర్ ఎస్ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు కనీస వేతనం ప్రతిపాదనలకే పరిమిత ము చేసిందన్నారు. గత టీ ఆర్ ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం యజమానులకు అనుకూలంగానే వ్యవహారిస్తున్నాయన్నారు. పారిశ్రామిక యజమనులకు లాభాలు కూడపెట్టెందుకే కనీస వేతన జీఓలను సవరించడం లేదని ఆరోపించారు. కంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగవ కార్మిక కోడ్లు ఏప్రిల్ నుంచి అమలు కాబోతున్నాయని ఇవి అమలు అయితే కార్మికులు కనీస హక్కులను కోల్పోతారని కనీస వేతనం అడిగె హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కోల్పోయే ప్రమాదం నెలకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్ లను వెనక్కి నెట్టేందుకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ధర్నాలు సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు విజయ వర్ధన్ రాజు ఉపాధి హమి పథకం క్షేత్ర సహాయకుల సంఘం జిల్లా నాయకులు ప్రసాద్, మానికప్ప వివో ఎలా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లడారు . అనంతరం నారాయణపేట కలెక్టరేట్ ఏఓ జయసుధ గారికి వినతిపత్రం అందజేసారు. బాబు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి సాయిలు బీసీ సంక్షేమ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కృష్ణ మడివాల్ ,ఉమాదేవి ,లక్ష్మీదేవి , 104 ఆరోగ్యశ్రీ ఉద్యోగ నేతలు భాస్కర్ హమాలీ యూనియన్ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు విపత్కర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలి

## అంబేద్కర్ వర్సిటీ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి,

## ఫిట్ ఇండియాలో భాగంగా అంబేద్కర్ వర్సిటీ లో..కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ అవగాహన కార్యక్రమం





హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర యువజన వ్యవహారాలు –క్రీడల మంత్రిత్వ శాఖ, యూజీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగానిర్వహిస్తున్న ఫిట్ ఇండియాలో మహిళల క్రీడా వారోత్సవాల్లో భాగంగా డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో వాకో ఇండియా, కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ సంయుక్తంగా కిక్ బాక్సింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని స్త్రీలు, బాలికలకు : హక్కులు, సమానత్వం, సాధికారత అనే అంశంపై ప్రసంగించారు. ఆమే మాట్లాడుతూ మహిళలు, బాలికలకు సమాజంలో హక్కులు, సమానత్వం, సాధికారత చాలా అవసరమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సమాన భాగస్వామ్యం కలిగి ఉండాలని, వారి హక్కులను గౌరవించాలని, శారీరకంగా, మానసికంగా,వేధింపులకు గురిచేయరాదని పేర్కొన్నారు.ప్రజా స్వామ్య పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలు చురుకుగా పాల్గొనాలని పిలువునిచ్చారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో కిక్ బాక్సింగ్ లో బంగారు పతక విజేతగా నిలిచిన ప్రవీణ్ కుమార్ డా. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ విద్యార్థి కావడం, ఇదే వేదికపై ప్రవీణ్ కుమార్ ను సన్మానించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సి. రామాంజనేయులు; ప్రధాన కార్యదర్శి ఎం. మహిపాల్, కోచ్ సురేష్ పాటిల్, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశం పాల్గొన్న 10 మంది క్రీడాకారులు, యూజీసీ డెబ్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొ. పల్లవీ కాబ్డే, విశ్వవిద్యాలయ మహిళా విభాగ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొ. మేరీ సునంద; డా. కె.శ్రీదేవి, డా. రజనీ, డా. ప్రమీలా కేతావత్, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో ఘనంగా సుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు

- విజేతలకు సర్టిఫికెట్లు, షీల్డ్‌లు అందజేసిన సినీ నటుడు సుమన్
- ఆత్మీయ అతిథిగా పాల్గొన్న కొలిశెట్టి సంజయ్‌కుమార్
- సంజయ్‌కుమార్‌కు టోర్నమెంట్ జ్ఞాపికను అందజేసిన సుమన్
- మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతి ఒక్కరు నైపుణ్యత సాధించాలి : కొలిశెట్టి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఎల్బీనగర్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో వద్ద ఫౌండర్ చైర్మన్ ఇస్కొ అండ్ విఎన్‌కెవి టోర్నమెంట్ డైరెక్టర్ వి. నరేందర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సనీ నటుడు, కరాటే బ్లాక్ బెల్ట్ సుమన్ తల్వార్ హాజరై గెలుపొందిన విధ్యార్థులకు సర్టిఫికెట్లు, షీల్డ్స్, సుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 అందించారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరైన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ను నటుడు సుమన్, టోర్నమెంట్ డైరెక్టర్‌నరేందర్ లు శాలువా కప్పి టోర్నమెంట్ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ నేటి తరాల మెరుగైన జీవితం కోసం, రేపటి తరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి విధ్యార్థి ప్రతి రోజు ఉదయం కాసేపు యోగ, కరాటే (మార్షల్ ఆర్ట్స్ ) లో నైపుణ్యత సాదించాల్సిన అవసరం ఉందన్నారు. యోగా ద్వారా ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత చేకూరుతుందని, మార్షల్ ఆర్ట్స్ ద్వారా శారీరక ధృఢత్వంతో పాటు ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండడం ద్వారా మనం ఎంచుకున్న గోల్స్ ను సాధించగలుగుతామని సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా నరేందర్ ఆధ్వర్యంలో వేల మంది విధ్యార్థులు మార్షల్ ఆర్ట్స్ లో నైపుణ్యత సాదించడం హర్షణీయమని, దేశ విదేశాల్లో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ పోటీలలో విఎన్‌కెవి విధ్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని గుర్తు చేశారు. స్టేడియంలో సుమన్ తల్వార్ లెజెండ్రి 2025 కప్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి



నందుకు నరేందర్, ఇస్కొ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యకరమంలో భారత్ సేవా సహకార ఫోరం ఫౌండర్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, కరాటే రాజు, కొత్త కురుమ శివకుమార్, వారుణ్ డెవలపర్స్ సిఎండి రమేష్ నాయుడు, క్రియేటివ్ విజువలైజర్, మల్టీ మీడియా ప్రొఫెషనల్ సిహెచ్. శ్రీనివాస్, ఛీఫ్ ఆర్గనైజర్స్ ఎం. నర్సింగ్, కె. గణేష్, వి. సంతప్‌కుమార్, వివిధ పాఠశాలల విధ్యార్థులు పాల్గొన్నారు.

# సిమెంట్ బార్కెట్స్‌ను తొలగించండి






హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ లోని హైవే కాలనీలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి పర్యటించి కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై సైకిల్ ట్రాక్ అని వేసి కాలనీలోకి రాకుండా చాలా ఇబ్బందికరంగా మారిన సైకిల్ ట్రాక్ లైన్, ఫుట్ పాత్ పై పెడుతున్న దెబ్బల, తోపుడుబండ్ల వలన చాలా ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో పాటు రోడ్డుపై ఉన్న బిల్డింగ్ లకు ఎలాంటి పార్కింగ్ స్థలం లేకపోవడం కారణంగా వాహనాలు రోడ్డు పైనే పార్క్ చేయడంతో పాటు కాలనీకి రావడానికి చాలా ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. రోడ్డు పైన నిర్మించిన సైకిల్ ట్రాక్ వలన రోడ్డుపై ట్రాఫిక్ జామే తప్ప ఎలాంటి లాభం లేదన్నారు. సరైన పార్కింగ్ లేని బిల్డింగ్ లో షా హౌస్ హోటల్, రెస్టారెంట్లు, లాడ్జిలు, వ్యాపారస్తుల షాపులకు వచ్చే కస్టమర్లకు సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్డుపైన పార్క్ చేస్తున్నారు. కాబట్టి వెంటనే సంబంధిత ట్రాఫిక్ పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన భూగర్భ డ్రైనేజీ లైన్లు కూడా నూతనంగా నిర్మించుకుందామని తొందరలోనే సమస్యను పరిష్కరించుకుందామని వారు తెలియజేసిన కాలనీలోని మిగతా సమస్యలు కూడా దశలవారీగా కృషి చేసుకుందామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు విజయ్ భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ యాదవ్, రవి, హరీష్ రెడ్డి, సాగర్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యానికి హాజరు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానము, అడ్డికమెట్ ఆలయ అర్చకులు తూప్రాణి లక్షణాచార్యులు వివాహ మహోత్సవానికి అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి , రీజినల్ జాయింట్ కమిషనర్ ఇంచార్జ్ దేవదాయ శాఖ రామకృష్ణారావు హాజరై శుభాకాంక్షలు తెలిపారు .వీరు ఇరువురు 2017 లో విడుదలైన జీ.వో 577 ఆలయ అర్చక, ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకై ఎంతో కృషి చేశారని జే.ఏ.సీ. ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాండూరి కృష్ణమాచారి గుర్తు చేశారు. అర్చక, ఉద్యోగులు సర్వదా కృతజ్ఞులమని వారి రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు కొడకండ్ల శ్రీధర్ ఆచార్యులు, కార్య నిర్వహణ అధికారి పి.లక్ష్మారెడ్డి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పి. ప్రభాకర్ రావు , పరాశరం రవీంద్ర ఆచార్యులు కన్వీనర్ జే ఏ.సీ., అగ్నిహోత్ర చంద్రశేఖర్ శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్, గ్రేటర్ అధ్యక్షులు బండారి జగపతి తదితరులు పాల్గొన్నారు

# మార్చ్ 8న ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఇఫ్తార్ విందు

## - ఆప్ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులూ అఫ్జల్ సలీం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మార్చ్ 8 న ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని ఆప్ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులూ ఆఫ్జల్ సలీం తెలిపారు. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ .. ముస్లిం సోదరులంతా ఉపవాసాలు చేసేవారితోపాటు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలవారు పాల్గొనటానికి ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో మతతత్వ విద్వేషపూరిత చర్యలు సర్వసాధారణం అవుతున్న ఇలాంటి సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ శాఖ ఇఫ్తార్ విందు నిర్వహించడం ఆదర్శప్రాయమైన ఉదాహరణ అని అభివర్ణించారు. మత సామరస్యాన్ని బలోపేతం చేయడంలో చాలా దోహదపడే గొప్ప ఇఫ్తార్ విందు లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆప్ మహిళా విభాగం నాయకురాలు నర్సింగ్ యమునా గౌడ్, డాక్టర్స్ విభాగం నాయకురాలు లక్ష్య నాయుడు, మైనారిటీ విభాగం నాయకులూ అజీమ్ బేగ్, షాబాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రయ విక్రయాలు లేక వెల వెల పోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం




జీడిమెట్ల మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో క్రయ విక్రయాలు లేక రిజిస్ట్రేషన్ కార్యాలయం వెలవెలబోతోంది. యల్.ఆర్.యస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని ఆన్ లైన్ లో చూపించడం వలన రిజిస్ట్రేషన్ లు జరుగడంలేదు. యల్.ఆర్.యస్ దరఖాస్తు చేసుకొని 75 శాతం డబ్బులు కట్టి ఉంటేనే రిజిస్ట్రేషన్ లు జరుగుతాయని ఆన్ లైన్ లో చూపిస్తుందని క్రయ విక్రయాదారులు అయోమయంలో పడ్డారు. ఒకవేళ కొనుగోలు చేసిన ప్లాటు ఏఫ్.టి.యల్ ఉందా, బఫర్ జోన్ లో ఉందా, కాలువలో ఉందా కూడ తెలియదు. ఒకవేళ కొన్న తదుపరి ప్రొసీడింగ్ ఆర్డర్ రానిచో విక్రయదారుడు నగదు తిరిగి ఇస్తాడని చాలామంది అనుమానపడుతున్నారు. ఈ విషయమై సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చినచో రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉంది. లేనిచో క్రయవిక్రయాలు పడిపోయే అవకాశం ఉన్నందున తక్షణమే స్పష్టమైన హామీ ఇవ్వాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

# నేతకానిలపై తుపాకి పెట్టి మాదిగలను కాలుస్తున్న మందకృష్ణ

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి ఆగ్రహం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :30 ఏళ్లగా వర్గీకరణ ఉద్యమాన్ని తానే నడిపిస్తున్నానన్న మందకృష్ణ, సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ పైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటున్న నేపథ్యంలో ఆ ఫలాలను మాదిగ దక్కకుండా చేయాలని మందకృష్ణ కుట్రలకు తరలిపోయాడని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి ఆగ్రహించారు. వర్గీకరణ క్రెడిట్ తనకు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ కి పోతుందని భయపడుతున్న మందకృష్ణ మాదిగ , ఇప్పుడు నేతకాని కులస్తులపైన తుపాకి పెట్టి మాదిగ జాతిని కాల్చుతున్నాడని ఆయన ఆరోపించారు. గురువారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు రాపోలు రాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఇంచార్జి నందు నరసింహారావు, కన్వీనర్ మీసాల మల్లేష్ ల తో కలిసి మాట్లాడారు. మందకృష్ణ మాదిగకు వర్గీకరణ ఇష్టం లేదని, అందుకే వివిధ కుల సంఘాలతో ముఖ్యమంత్రికి రిప్రజెంటేషన్లు ఇస్తున్నాడని అన్నారు. వర్గీకరణ ఆపాలని తాను ఎన్ని కుట్రలు చేసినా, గురువారం క్యాబినెట్లో రిపోర్టును మళ్లీ యధావిధిగా ఆమోదించడం అభినందనీయంగా చెప్పారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ చట్టం కూడా యధాతథంగా ఉండాలని మాదిగలు కోరుకుంటున్నట్లుగా వెల్లడించారు .కృష్ణ మాదిగ ట్యాంక్ బండ్ లో దూకిన వర్గీకరణ ఆగదని హెచ్చరించారు. వర్గీకరణ చట్టమైన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా మాదిగల కృతజ్ఞత యాత్ర చేస్తామని తెలిపారు. ఈ యాత్ర 10 రోజులపాటు 33 జిల్లా కేంద్రాల్లో జరగనున్నట్లు వెల్లడించారు. మాదిగలు రేవంత్ రెడ్డి వెంటే ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ నంద్రున్ నరసింహ మాదిగ, ఎన్ డి ఎస్ ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బుదల బాబురావు, ఎమ్మార్పీఎస్ కేవీస్ బాబు రాష్ట్ర అధ్యక్షులు బోయిని ఎల్లేష్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల సాయన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు వరలక్ష్మి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారపాటి సాయిలు, నంగనూరు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కేవీకి మోకాలి ఆపరేషన్..



ముషీరాబాద్ మేజర్న్యూస్ :తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారికి బేగంపేటలోని కిమ్స్-సన్షైన్ దవఖానలో బుధవారం మోకాలికి శస్త్ర చికిత్స జరిగింది. గత కొంత కాలంగా మోకాలి నొప్పితో భాధపడుతున్న రమణాచారికి ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ గురువారెడ్డి నేతృత్వంలోని వైద్యుల బృందం మోకాలికి శస్త్ర చికిత్స నిర్వహించారు. రమణాచారికి మోకాలి శస్త్రచికిత్స విజయవంతమైనట్లు తెలిపారు.గత రెండు సంవత్సరాల క్రితం ఒక కాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. మళ్లీ ఆయనకు మరో కాలికి శస్త్ర చికిత్స అవసరం పడడంతో తప్పని పరిస్థితిలో దానికి కూడా బుధవారం చికిత్స చేయించుకున్నారు. ఐసీయులో చికిత్స పొందుతున్న రమణాచారిని గురువారం ప్రత్యేక గదికి తరలించి మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందిన అనంతరం ఆరోగ్యం మెరుగుపడగానే డిశ్చార్జి చేసే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. ఒక నెలరోజుల పాటు ఫిజియోథెరపి ప్రక్రియ ద్వారా ఆయన కోలుకుంటారని వైద్యులు తెలిపారు.

# మారుతి నగర్ శివాజీ పార్క్ లో బోర్ పనులకు సర్వే



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ లో గురువారం కార్పొరేటర్ శ్రవణ్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ కాలనీలో నూతనం గా ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ (శివాజీ)పార్క్ ను ఆయన పరిశీలించారు. స్థానికులు వినతి మేరకు ఇక్కడ బోర్ సదుపాయం ఏర్పాటు చేసేందుకు జియోలోజిస్ట్ ద్వారా సర్వే చేయించారు. ఈ సర్వే లో రెండు పాయింట్స్ ను గుర్తించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...శివాజీ పార్క్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. పార్క్ గోడల పైన అస్టేటిక్ పెయింట్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జియోలజిస్ట్ రామారావు, రాజు, వెంకటేష్,మాజీ కౌన్సిలర్ విజయ్, వేణుయాదవ్, జై కృష్ణ, రాంచందర్ ముదిరాజ్, శంకర్, రవి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విలేకరుల దోపిడీని అరికట్టాలి

- ఇంటి నిర్మాణ యజమానులను దోసుకుంటున్న నకిలీలు
- దళిత బహుజన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పి ఎన్ చారి



సైఫాబాద్, మేజర్ న్యూస్: మీరు కొత్త ఇల్లు కట్టు కుంటున్నారా, నీటికోసంబోర్ వేయించు కుంటున్నారా, మీలాంటి వారికోసం ఎదురు చూస్తున్న కొంతమంది మీవద్దకు నెంబర్ లేని వాహనాల్లో వొస్తారు. తాము మీడియా (విలేకరులు)అని, పేరే తెలియని పేపర్ లు, యూ ట్యూబ్ ఛానల్స్ ప్రతినిధులమని, ఇంటి యజమానులను భయ భ్రాంతులకు గురిచేయడమే కాకుండా, అన్నీ ప్రభుత్వ నిర్మాణ అనుమతులున్నా, జి హెచ్ ఎం సి, అధికారులతో చెప్పి ఇంటిని కూల్చివేయిస్తామని బెదిటిస్తున్న నకిలీ విలేకరులు లక్షల్లో ఇంటి యాజమానుల నుండి డోసుకుంటున్నారని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వందల్లో నకిలీ విలేకరులు నిత్యం ఇదే దందా కొనసాగిస్తూ, నిజ మైన పాత్రికేయులకు సమాజంలో ఉన్న గౌరవాన్ని దిగజార్చడమే కాకుండా వారినీ దోపిడీ దార్లుగా ముద్రవెస్తున్న నకిలీ పేపర్లు, యుట్యూబ్ ఛానళ్ల పేరుతో చాలామని అవుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులను, ఇంటి నిర్మాణం చేసుకుంటున్న యజమానులను బెదిరిస్తూ దండుకుంటున్న వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని, దళిత బహుజన పార్టీ, తెలంగాణ రాష్ట్ర, కార్యదర్శి, పడకంటి. నర్సింహా చారి కోరారు, నల్లకుంటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ లోని శివారు ప్రాంతాల్లో నకిలీ విలేకరుల బెడద నేటికీ ఉందని, కొన్ని సంవత్సరాలనుండి నగరంలో వీరి బెదిరింపు దోపిడీ కీ అడ్డులేకుండా పోయిందన్నారు.అంబర్ పేట నియోజక వర్గం లో వీరి ఆగదాలు మితిమీరిపోయాయాని,తాజాగా నల్లకుంటలో అన్నీ అనుమతులతో, ఓ ఇంటి నిర్మాణం జరుగుతుండగా, నకిలీ విలేకరు లైన సురేష్ ,(నారాయణ గూడా) సూరన్న ( ఎ ల్ బినగర్) కు చెందిన దోపిడీ దారులు రెండు నెలలుగా, సదరు ఇంటి యజమానిని స్వయంగా బెదిరించడమే కాకుండా, సెల్ ఫోన్ ల ద్వారా రెండు లక్షలు ఇవ్వాలని వేదిస్తున్నారని నర్సింహా చారి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చెప్పినా మేము వినమని, అధికారులతో చెప్పి ఇంటిని కూల్చియిస్తామని బెదిరించారని, పూర్తి ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. స్థానిక విలేకరులకు విషయం తెలియచేయగా, నకిలీ విలేకరులు వారెవరూ తమకు తెలియదని స్పష్టం చేశారని, అలాంటి వారి వల్ల తమకు అపఖ్యాతి వస్తోందని, వారు విచారం వ్యక్తం చేసారని నర్సింహా చారి వెల్లడించారు. ఇలాంటి దోపిడీ దారుల పట్ల పోలీసు ఉన్నతా ధికారులు, జర్నలిస్ట్ యూనియన్ లు చర్యలు తీసుకోవాలని నర్సింహా చారి విజ్ఞప్తి చేసారు.

# జవహర్నగర్లో కార్పొరేటర్, అధికారుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ మెయిన్ రోడ్డు నుండి జవహర్ నగర్ లలో కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ ఈఈ లక్ష్మణ్, ట్రాఫిక్ సిఐ నరసింహ, డీఈ లౌక్య, ఏ ఈ శ్రీకాంత్ లతో కలిసి పర్యటించా రు. స్థానికంగా నెలకొన్న సమస్యలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గోపాల్ నగర్ మెయిన్ రోడ్డు నుండి జవహార్ నగర్ లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి వరకు (మెయిన్ రోడ్ 2 సైడ్స్) సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ 52 లక్షలు మంజూరైనాయని, ఈ పనులు త్వరలో ప్రారంభమవు తాయని తెలిపారు. కార్యక్ర మంలో వర్క్ ఇన్స్పెక్టర్ రజినీ కాంత్, కిషోర్, నారాయణ,ముత్యం రెడ్డి,అరుణ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత జీఎన్ వీ సతీష్ కు మైనంపల్లి హన్మంతరావు పరామర్శ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల ప్రమాదంలో గాయపడిన మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీఎన్ వీ సతీష్ కుమార్ ను గురువారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శించారు. ఆయన యోగ క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకుని పరిపూర్ణ ఆరోగ్యంతో మల్కాజిగిరి ప్రజలకు తన వంతు సేవలను అందించాలని ఈ సందర్భం గా మైనంపల్లి హన్మంతరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, నాయకులు వెంకటేష్ యాదవ్,నక్క ప్రభాకర్ గౌడ్,బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్,సంతోష్ రాందాస్ ముది రాజ్,కన్నా,ఇస్తారి తదితరు లు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ బాక్స్ డ్రైన్ పనులు త్వరగా ప్రారంభించాలి

## సమీక్ష సమావేశంలో.. కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ అధికారులకు ఆదేశాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ నుండి బండ చెరువు వరకు బాక్స్ డ్రెయిన్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఎస్ ఎన్ డీపీ అధికారులు ఏఈ వశిష్ట, డిఇ సందీప్, కాంట్రాక్టర్ లతో అభివృ ద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ...హనుమాన్ నగర్, ఆర్టీసీకాలనీ మీదు గా బండ చెరువు వరకు ఎస్ ఎన్ డీ పి ద్వారా బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం సుమారు 1 కోటి 70 లక్షలు నిధులు మంజూ రైనా ఇంకా ఈ పనులు ఎందుకు మొదలు పెట్టలేదని ప్రశ్నించారు. గత ఏడాది తాను ప్రజల అభ్యర్థన మేరకు అధికారులతో కలిసి ఆ కాలనీలో పర్యటించి ప్రతిపాదనలు తయారు చేసి పంపితే, నిధులు శాంక్షన్ అయ్యి 9 నెలలు కావస్తున్నా ఇంకా పనులు ప్రారంభం కాలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రెండు, మూడు రోజుల్లోనే ఈ పనులు మొదలు పెడతామని ఈ సంద ర్భంగా ఏఈ వశిష్ట, డిఇ సందీప్ సమాధాన మిచ్చారు.

# ఐ టి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శైలజా రామయ్యార్ దంపతుల వివాహ దినోత్సవం

## పాఠ్యపుస్తకాల పంపిణి టీ పి సి సి, కార్యదర్శి, పడకంటి రాజు చారి.

సైఫాబాద్, మేజర్ న్యూస్: ఇన్ఫర్మేషన్ తెక్నాలజీ శాఖ మంత్రి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఐఏఎస్ అధికారి, శైలజా రామయ్యర్ ల వివాహదినోత్సా వాన్ని పురస్కరించుకొని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర కార్యదర్శి, పడకంటి రాజు చారి, ఇతర కాంగ్రెస్ నాయకులు గురువారం శ్రీధర్ బాబు దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నగరం లోని అనాథ విద్యార్థిని, విద్యార్థులకు భోజనం, పాఠ్యపుస్తకాలు రాజు చారి నెత్రుత్వం లో అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు చారి మాట్లాడుతూ ప్రముఖుల పుట్టిన రోజులు, వివాహ దినోతచ్చా వాల సందర్భంగా, పేదలు, విద్యార్థుల కు ఇతోధికంగా తోచిన సహాయాన్ని అందించాలనే ధుద్దిళ్ళ శ్రీ పాదరావు మాటలను తాను మర్చిపోలేదని గుర్తు చేసుకున్నారు.

# 8,9 తేదీల్లో భగీరథ నీటి సరఫరా బంద్

## : ఈఈ. వెంకట్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా పరిధిలోని పలు మండలాలకు ఈ నెల8,9 తేదీల్లో రెండు రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా అనివార్య కారణాల వల్ల నిలిపి వేస్తున్నట్లు మిషన్ భగీరథ పతాకం ఈ ఈ.వెంకట్ రెడ్డి తెలిపారు. 8న ఉదయం 6:00 గంటల నుండి 9 న ఉదయం 6:00 గంటల వరకు మొత్తం 24 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుం దన్నా రు. మన్యంకొండ నుండి మరికల్ పోయే దారిలో దేవరకద్ర అర్చ్ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అవుతున్నాయి. లీకేజీ అవుతున్న పైపులు తీసి కొత్త పైపులు అమర్చటానికి నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుందనీ తెలిపారు.ఈ పని పూర్తి కావడానికి సుమారు 24 గంటలు నీటి సరపరా ఆపివేయడం జరుగుతుందన్నారు. దీనివలన మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ ఆసెంబ్లీనియోజకర్వార్గాలలోని దేవర్కద్ర, నర్వ, మరికల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద మండలాలు పూర్తిగా మరియు కౌకుంట్ల, చిన్నచింతకుంట, మక్తల్, దన్వాడ మండలాలు పాక్షికంగా, మక్తల, నారాయ ణపేటమున్సిపాలిటీలు పూర్తిగా మొత్తం 245 గ్రామాలు 2 మున్సిపాలిటీలు నీటి సరపరా ఉండదని తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు 25% రాయితీ

## - మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** అనాథరైజ్డ్ లేఅవుట్ల యందలి ప్లాట్లు అనాథరైజ్డ్ లేఅవుట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025లోగా క్రమబద్ధీక రించి ఫీజు చెల్లించిన వారికి 25% రాయితీ లభిస్తుందని మునిసిపల్ కమిషనర్ నరేష్ బాబు తెలిపారు. గురువారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో ఎల్టీపీలతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుర కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 28 తేదీ 20.02.2025 ద్వారా ఎల్ ఆర్ ఎస్ కట్టుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వికాస్ తో పాటు కార్యాలయ సిబ్బంది, ఎల్టిపీలు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి దానం మహోన్నతం

## - మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హరినారయణ భాట్టాడ్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** వేసవిలో నీటి దానం మహోన్నతమైనదని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హారినారాయన భట్టద్ అన్నారు. గురువారం నారాయణ పేటలో శ్రీ రాఘవేంద్ర స్వామి వారి 430 వ జయంతి సందర్భంగా అంబేడ్కర్ సర్కిల్‌లో కూరగాయల రవిగౌడ్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని ఆయన ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి దానం ఎంతో గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమం దశాబ్దంనర కాలంగా నిర్వహిస్తున్న రవిగౌద్‌ను రాఘవేంద్రస్వామి సమితి సభ్యులను అభినందించారు. అనంతరం చిన్న పిల్లల ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పాలు పంపిణీ చేశారు.

# పిల్లలను రెగ్యులర్‌గా పాఠశాలకు పంపించండి

## - పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ - మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** వివిధ గ్రామాలలో ఈరెగ్యులర్ ఉన్న పిల్లలకు కైలాస సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో గత వారం రోజుల క్రితం నుండి గ్రామ గ్రామాన తిరుగుతూ బడికి వెళ్ళని పిల్లలందరి కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని చైతన్యవంతం చేసి వారందరినీ తెలకపల్లి మండల కేంద్రానికి పిలిపించి మండల వనరుల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీశైలం . మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి. పాల్గొని మాట్లాడుతూ పిల్లలందరికీ పాఠశాలకు రెగ్యులర్గా పంపించాలని పాఠశాలకు వెళ్లకుంటే ఇంటిదగ్గర ఉంటే వచ్చే ఆలోచనలు చెడు దారికి దారి తీస్తాయని అలాంటి వైపు వెళ్లకుండా పాఠశాల దారి పట్టే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. ఎక్కడైనా గ్రామాలలో పిల్లలు బడి బయట ఉన్న. ఇతరుల దగ్గర జీతాలుగా పనిచేసిన. ఇతర ప్రాంతాలకు రవాణా చేసిన. పిల్లలపై లైంగిక వేధింపులు చేసిన. బాల్య వివాహాలు చేసినట్లు మీ దృష్టికి వస్తే 1098 కి సమాచారం అందజేయాలని అట్టి పిల్లలను విముక్తి కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తామని అన్నారు. చిన్ననాటిప్పుడే పిల్లలు పాఠశాల మనివేసినచొ పై తరగతులకు వెళ్ళినప్పుడు తరగతి గదుల్లో కూర్చోకుండా చదువుపై శ్రద్ధ పెట్టకుండా బడికి రాకుండా ఉంటారని అన్నారు. తెలకపల్లి ఉన్నత పాఠశాలలో ఈ రెగ్యులర్ గా ఉన్న పిల్లల కుటుంబాలకు వెళ్లి కోనేరు స్వచ్ఛంద సంస్థ బృందం ఎంతో కృషి చేస్తూ వారి జీవితాలలో వెలుగులు నివ్వుతోందని అన్నారు. ఇకనుంచి ప్రతి బాల బాలికలు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. రెగ్యులర్ అయినటువంటి 20 మంది పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని ఉన్నత పాఠశాలకు పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీశైలం. మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి. కోనేరు సంస్థ డైరెక్టర్ సలీం. తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు. డిసిపియు యూనిట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మల్లేష్. చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది ప్రమీల. కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు ఏరియా కోఆర్డినేటర్లు శ్రీనివాస్ యాదవ్ జాకీర్ హుస్సేన్. కమునిటి మొబైలెజర్ రజిత. సీఆర్పీలు శ్యామ్ .విష్ణు. తదితరులున్నారు.

# ముస్లిం ఉద్యోగులకు రంజాన్ వెసులుబాటు అమలు చేయాలి

**పాలమూరు మేజర్ న్యూస్ :** రంజాన్ మాస ఉపవాస దీక్షల సందర్భంగా అన్ని విభాగాల అన్ని కేటగిరీ ల ఉద్యోగస్తులకు వెసులుబాటు కల్పించి అమలు చేయాలని ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు షేఖ్ ఫరుఖ్ హుస్సేన్, సయ్యద్ వషీద్ షాహ్ ఖాద్రి గురువారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. రంజాన్ సమయంలో ఒక గంట ముందు తమ విధి నిర్వహణ ముగించుకొని వెళ్ళాలి అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆర్టీసీ లోని జోనల్ వర్క్ షాప్ వర్క్ మేనేజర్ కవిత అమలు పరచకుండా ముస్లిం కార్మికులకు తీవ్రఇబ్బందులు కలుగ చేస్తుందని తెలిపారు. గురువారం వారు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ కు వినతి పత్రం పంపించారు గతములో ఇలాగే ప్రవర్తిస్తే అప్పటి అధికారులు స్పందిస్తే వెసులు బాటు అమలు పరిచిందని తెలిపారు. రవాణా శాఖ మంత్రి ,మేనేజింగ్ డైరెక్టర్లు స్పందించి జోనల్ వర్క్ షాప్ లో పనిచేయుచున్న ముస్లిం కార్మికులకు రమజాన్ గంట వెసులు బాటు అమలుకు తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు

# రేపు జాతీయ మెగా లోక్ అదాలత్ -సిఐ శివశంకర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రేపు జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ ఒక ప్రకటనలో మాట్లాడుతు జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయ శాఖ ఇచ్చిన అవకాశాన్ని నారాయణపేట సర్కిల్ పరిధిలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం చేసుకోవచ్చని సీఐ తెలిపారు.

# పీయూలో ప్రాజెక్టు రూప కల్పన, పద్ధతులపై అవగాహన కార్యక్రమం



**మహబూబ్‌నగర్ పియూ మేజర్‌న్యూస్ :** రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప వాణిజ్య శాస్త్ర విభాగం విద్యార్థులకు గురువారం ప్రాజెక్ట్ రూప కల్పన– పద్ధతులు పై అవగాహన కల్పించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ ,విద్యార్థులు బ్యాంకింగ్, భీమా, వ్యాపార, వాణిజ్య అంశాలలో ఏదయినా అంశాన్ని ఎన్నుకొని, క్లుప్తంగా పరిశీలించి, అధ్యయనం చేసి, సమగ్రంగా పరిశోదించాలని సూచించారు. విద్యార్థులలో వికాసం, సృజనత్మాకత, విశ్లేషణ నైపుణ్యాలు పెరుగుతాయాని అన్నారు .కార్యక్రమంలో విభాగధిపతి డా రాజ్ కుమార్ ,అధ్యాపకులు డా అనురాధ రెడ్డి, రంగప్ప, సురేష్, డా వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757